ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.09.07.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ కూకట్ పల్లిలో కల్తీ కల్లు తాగిన ఘటనలో ఒకరు మరణించారు. అస్వస్థతకు గురైన పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
2. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను కోరారు.
3. 2036లో జరిగే ఒలింపిక్స్ లో దేశం తరఫున తెలంగాణ క్రీడాకారులు పాల్గొని బంగారు పతకాలు సాధించడమే లక్ష్యంగా క్రీడా విధానం తీసుకువచ్చామని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు.
4. దేశంలో ఈరోజు వివిధ కార్మిక సంఘాలు భారత్ బంద్ నిర్వహిస్తున్నాయి.

------------------------

**కల్తీ కల్లు**

హైదరాబాద్, కూకట్‌పల్లిలో కల్తీకల్లు తాగిన ఘటనలో ఒకరు మరణించారు. మరో ఇద్దరు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కల్లు కంపౌండ్ లను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై కె పి హెచ్ బి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బాధితులను పరామర్శించారు. కల్తీకల్లు తాగి నిన్న 19 మంది అస్వస్థతకు గురైన వారిలో 12 మంది పంజాగుట్ట నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు.

**డెస్క్**

------------------------------

**CM-PEEYUSH GOEL**

సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న పీయూష్ గోయల్ తో సమావేశమై తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు కార్యక్రమం కింద ఆమోదించిన 596.61 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ - బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కాగా పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి హైదరాబాద్ బయలుదేరారు.

**DESK**

-------------------------------

**SRD SIGATCHI UP DATE**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య 44 కు చేరింది. 17 మంది కార్మికులు వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సిగాచి పరిశ్రమలో పని చేస్తున్న మరో 7 మంది కార్మికుల అవశేషాల కోసం NDRF, SDRF, హైడ్రా .....మునిసిపల్ సిబ్బంది...... పరిశ్రమ ఆవరణలో గాలిస్తున్నారు. శిథిలాలలో 100 కు పైగా మానవ అవశేషాలను సేకరించి డిఎన్ఏ రిపోర్టు కోసం పంపారు. ఇప్పటివరకు లభించిన అవశేషాలతో DNA ను బాధిత కుటుంబ సభ్యుల డీఎన్ఏ తో గుర్తించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ లభించని ఏడుగురి ఆచూకీ దొరికే వరకు సహాయక చర్యలు సాగనున్నాయి.. సిగాచి బాధితులకు కార్మిక పాలనాధికార కార్యాలయం లో నివాస వసతి, భోజన సౌకర్యం కల్పించారు.

**PTC SRD**

-------------------------

**బండి సంజయ్ - కరీంనగర్**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పదవ తరగతి చదివె విద్యార్థిని, విద్యార్థులకు 20 వేల సైకిల్లను పంపిణి చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ రోజు ప్రారంభించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని మండలాల గ్రామాల్లో విద్యార్థులకు ఈ సైకిళ్లు అందించనున్నారు. వీటిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కానుక పేరుతో అందిస్తున్నారు

**పీటీసీ/కరీంనగర్**

------------------

**KRMNR  INDIRAMMA ILLU**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులు కరీంనగర్ జిల్లాలో వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా హౌసింగ్ కార్పోరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.గంగాధర్ తెలిపారు.  జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ ఆకాశవాణి ప్రతినిధి హనుమాండ్ల సంపత్ కుమార్ కు వివరిస్తూ......

ఎం.గంగాధర్ .......... బైట్

ప్రాజెక్ట్ డైరెక్టర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ,కరీంనగర్

**PTC KRMNR**

------------------------

**SC COMMISSION REPORT**

జాతీయ ఎస్సీ కమిషన్  2023-24కు సంబంధించిన వార్షిక నివేదికను  రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు నిన్న అందజేసింది. కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా, సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్‌కుశ్‌కుమార్, కార్యదర్శి గుడే శ్రీనివాస్ ఆమెను కలిసి నివేదిక ప్రతిని అందించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ని అనుసరించి ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రక్షణకు సంబంధించిన అంశాలను నివేదిక రూపంలో వారు రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు.

**DESK**

---------------------------

**KREEDA POLICY MINISTER**

2036 లో జరిగే ఒలింపిక్స్ లో దేశం తరఫున తెలంగాణ క్రీడాకారులు పాల్గొని బంగారు పతకాలు సాధించడమే లక్ష్యంగా క్రీడా పాలసీ తీసుకువచ్చామని క్రీడల శాఖమంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. ఈరోజు ఆయన నారాయణపేట జిల్లా మక్తల్ లో ఆకాశవాణి విలేకరితో మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి ఒలింపిక్స్ లో పతకాలు సాధించే దిశగా క్రీడాకారులను తయారు చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా పాలసీ తీసుకు వచ్చారని చెప్పారు. క్రీడా పాలసీ ప్రకారం ఒలింపిక్స్ క్రీడలలో బంగారు పతక విజేతలకు భారీ ఎత్తున నగదు పురస్కారాలతో పాటు ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. మక్తల్ నియోజక వర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆరున్నర కోట్ల రూపాయలతో క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడతున్నట్లు మంత్రి చెప్పారు.

----------- **బైట్ మంత్రి వాకిటి శ్రీహరి**-------

**PTC—MAHABUBNAGAR**

---------------------------

**MEDIGADDA FLOOD WATER**

మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల కారణంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఎగువ నుంచి 1 లక్షా 18 వేల క్యూసెక్కుల నీరు వస్తుండడంతో బ్యారేజి లోని 85 గేట్ల నుంచి దిగువకు నీటిని వదులుతున్నారు. మరోవైపు గోదావరికి వరద ప్రవాహం పెరగడంతో ములుగు జిల్లా తుపాకులగూడెంలోని సమ్మక్కసాగర్ బ్యారేజీ వద్ద అధికారులు 38 గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్ద నాలుగు పంపులతో నీటి పంపింగ్ కొనసాగుతోంది.

**DESK**

-------------------------

**NAGARJUNA SAGAR WATER LEVELS**

కాగా నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ జలాశయానికి ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 177 టీఎంసీలుగా ఉంది. సాగర్ కు ఎగువన కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. శ్రీశైలం డ్యామ్ 4 క్రస్ట్ గేట్ల ద్వారా కుడి , ఎడమ విద్యుత్ ఉత్పత్రి కేంద్రాల నుంచి దిగువకు లక్షా 14 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

**DESK**

-----------------------

**MG NAREGA**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ముల్క అరుణ చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

--------ముల్క అరుణ వాయిస్ బైట్ ---

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

-----------------------

**భారత్ బంద్**

దేశంలో ఈరోజు వివిధ కార్మిక సంఘాలు భారత్ బంద్ నిర్వహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న ఆర్థిక, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు, కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోంది.

రాష్ట్రంలో సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా సింగరేణిలో పని ఆగిపోయింది. సింగరేణి కార్మిక సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ ఎం ఎస్, టీబీజీకే ఏస్, సిఐటియు తదితర కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి సింగరేణి వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు.. దీంతో కోల్ బెల్ట్ లోని గనులు, వివిధ విభాగాల కార్యాలయాలు కార్మికులు లేక వెల వెల బోయాయి. కార్మికుల సమ్మెతో సింగరేణి వ్యాప్తంగా సుమారు 76 కోట్ల బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లిందని సింగరేణి యాజమాన్యం తెలిపింది.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వైకుంఠ దారి సమీపంలో కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలను కార్మిక సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. IPOల పేరుతో బ్యాంకులను కార్పొరేట్ చేతికి అప్పగించే కుట్రను ఆపాల్సిందేనని వారు కోరారు.

**పీటీసీ/మంచిర్యాల, యాదాద్రి భువనగిరి**

---------------------

**వరంగల్ - కలెక్టర్**

వరంగల్ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను, బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఆమె ఆదేశించారు.

**పీటీసీ/వరంగల్**

--------------------------